# ఐసిడిఎస్ మాసోత్సవాల కార్యక్రమాలను నిర్వహించిన ఐసిడిఎస్ అధికారి గంగరత్నమ్మ...



మాసోత్సవ కార్యక్రమాలకు హాజరైన అంగన్వాడీ కార్యకర్తలు...



పౌష్టికాహార పదార్థాల ప్రదర్శనలను తనిఖీ చేస్తున్న మండల అధికారులు, తెదేపా నాయకులు.



పౌష్టికాహారం ఆహార పదార్థాలు తీసుకోవడం ద్వారా తల్లి బిడ్డక్షేమం మండల తెదేపా కన్వీనర్ రాజశేఖర్

నల్లచెరువు, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:

నల్లచెరువు మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో శుక్రవారం ఐసిడిఎస్ అధికారి గంగరత్నమ్మ, సూపర్వైజర్ రఫీ ఉన్నిసా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల తెదేపా కన్వీనర్ రాజశేఖర్, సర్పంచ్ పంచరత్నమ్మ, ఏపిఎం రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు, గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహార పదార్థాలను సందర్శించారు.

అధికారులు, నాయకులు పౌష్టికాహార పదార్థాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టికాహార పదార్థాలను అంగన్వాడీ సెంటర్కు వచ్చే గర్భవతులు, బాలింతలు, తల్లిబిడ్డ ఇద్దరు ఆరోగ్యంగా ఉండా లని నేపథ్యంలో పౌష్టిక పదార్థాలు ప్రభుత్వం అందజేస్తుందని, తెలియ జేశారు.

అదేవిధంగా సిడిపిఓ గంగరత్నమ్మ మాట్లా డుతూ పౌష్టిక ఆహారం తీసుకోవడం ద్వారా తల్లిబిడ్డ ఆరోగ్యంగా జీవించడం, మహిళ గర్భం దాల్చినప్పటి నుంచి రెండు సంవత్సరాల వరకు పూర్తిగా ఆహారం మైన ఆహార పదార్థాలు తీసుకోవాలని మహిళలలో రక్తహీనత అరికట్ట వచ్చునని, అదే విధంగా ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు హారం తినే ముందు చేతులు శుభ్రంగా కడుక్కొని ఆహారం తీసుకోవాలన్నారు. మార్కెట్లో చౌకగా దొరికే పోషక విలువలున్న ఆహార పదార్థాలను తీసుకోవాలని అంగన్వాడీ సెంటర్ నందు ప్రభుత్వం అందజేస్తున్న మంచి పోషకాలు కలిగిన వస్తువులను రోజువారి తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎద్దుల అంజనప్ప, మాజీ సర్పంచ్ వెంకటరమణ, సూర్యనారాయణరెడ్డి, ఐసిడిఎస్ అధికారులు, అంగన్వాడీ కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

## నేడు టి కుంట్లపల్లిలో ఇది మంచి ప్రభుత్వం ఎందుకంటే

### - హాజరుకానునన్న ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త : నేడు(శనివారం) మండల పరిధిలోని తుమ్మలకుంట్లపల్లిలో ఉదయం 10 గంటలకు ఇది మంచి ప్రభుత్వం ఎందుకంటే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ వర్గాలు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డితో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డిలు ముఖ్య అతిథిగా హాజరవుతున్నారన్నారు. కావున ఈ కార్యక్రమానికి అధికారులు, ఉద్యోగులు, స్థానిక ప్రజాప్రతినిధులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## నేడు ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం ప్రారంభం

### - ప్రారంభించనున్న ఎమ్మెల్యే సింధూరరెడ్డి, ఎంపీ పార్థసారథి

ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త : మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ మైదానంలో నూతనంగా నిర్మించిన జూనియర్ కళాశాల భవన సముదాయాన్ని నేడు(శనివారం) పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికే పార్థసారధిల చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ వర్గాలు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కావున ఈ కార్యక్రమానికి అధికారులు, ఉద్యోగులు, స్థానిక ప్రజాప్రతినిధులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## పలువురిని పరామర్శించిన మాజీ మంత్రి పల్లె



షబ్బీర్ను ఓదార్చుతున్న పల్లె

ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త : వివిధ కారణాలతో మృతి చెందిన పలువురు టిడిపి నాయకులను శుక్రవారం మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పరామర్శిం చారు. మండల కేంద్రానికి చెందిన మైనార్టీ నాయకుడు పొగాకు షబ్బీర్బాష తల్లి సలీమా(85) అనారోగ్యంతో మృతి చెం దింది. మృతురాలు సలీమా భౌతికకాయంపై పూలమాలలు శ్రద్ధాంజలి ఘటించారు. అదే విధంగా మామిళ్లకుంట్లపల్లికి చెందిన మాజీ ఎంపీటిసి గంటా శ్రీనివాసులు సోదరుడు గంటా ఆనంద్ కుమారుడు మృతి చెందిన విషయం తెలుసుకుని ఇంటికి వెళ్లి సోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చి అధైర్యపడకండి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని ఉద్విగ్నతకు లోనయ్యారు. పల్లె వెంట జడ్పీటిసి మాజీ సభ్యుడు పిట్టా ఓబుళరెడ్డి, కన్వీనర్ జయచంద్ర, నిజాం, తుమ్మల మహబూబ్బాష, శివారెడ్డి, కరుణాకర్రెడ్డి, జౌళి బాబా, ఆరీఫ్ఖాన్, షాను, స్కూల్ కమిటీ ఛైర్మెన్ శ్రీనివాసులు, చాంద్బాష, సాదీ నాగరాజు, జెరిపిటి అంజినప్ప, ఎంపీటిసి శ్రీనివాసులు, అబ్లూ తదితరులు ఉన్నారు.

## మెరిట్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు



విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేస్తున్న దృశ్యం

నల్లమాడ సెప్టెంబర్ 21 ప్రభాతవార్త,

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో ఈయేడు మొదటి మూడు స్థానాల్లో ఉత్తీర్ణత సాధించిన ముగ్గురు విద్యార్థినులకు శుక్రవారం నగదు ప్రోత్సాహకాలు అందించారు. 1991-92 పదో తరగతి బ్యాచ్కు చెందిన అమెరికాలో ఉంటున్న నల్లమాడకు చెందిన ఆర్ఎస్ ప్రశాంత్ దుశాయ్ ప్రథమ బహుమతి కింద రూ.10వేలు నగదు సమకూర్చారు. ఈ మొత్తాన్ని రొద్దం నారాయణరెడ్డి మెమోరియల్ ట్రస్టు, ఎంఈఓ సురేష్ చేతుల మీదుగా మొదటి స్థానంలో ఉత్తీర్ణత సాధించిన సందీప్కు అందజేశారు. అలాగే ద్వితీయ స్థానంలో ఉత్తీర్ణత సాధించిన జ్యోతికి సోమగుట్టపల్లికి చెందిన సోమగుట్ట యంగారెడ్డి మెమోరియల్ ట్రస్టు రూ.6వేలు, తృతీయ స్థానంలో నిలిచిన సురేష్కు నల్లమాకు చెందిన జబ్బార్ఖాన్ మెమోరియల్ ట్రస్టు రూ.5వేలు నగదు ప్రోత్సాహకాలు అందిం చారు. అలాగే పదవతరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన నిరుపేద విద్యార్థి చరణ్కు చదివే హరిప్రసాద్ రూ.3వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం భాస్కర్రెడ్డి, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు సలాంఖాన్, ఎన్ఇ రామాంజినేయులు సుధాకర్రెడ్డి, చంద్రహాస్రెడ్డి, వీరశేఖర, శంకరనారాయణ, శ్రీకాంత్రెడ్డి, ఉత్తంరెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకి ఇరువైపులా ముళ్ల కంపలను జేసిబి సాయంతో తొలగించిన సర్పంచ్



రోడ్డుకి ఇరువైపులా ముళ్ల పొదలను జెసిబి సాయంతో సర్పంచ్ పంచరత్నమ్మ సర్వతో తొలగింపు.

నల్లచెరువు, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:

నల్లచెరువు మండల పరిధిలోని పత్రవాండ్లపల్లె చెరువు కట్టపైన ఏపుగా పెరిగిన ముళ్ల కంపలు ఎక్కువగా ఉన్నందున పత్రవాండ్లపల్లె ప్రజలు ఇబ్బందులకు గురికావడ ంతో గ్రామ సర్పంచ్కు విషయం తెలియజేయగా వెంటనే స్పందించి జేసిబి సహాయంతో కట్టకు ఇరువై పులా ఉన్న కంపచెట్లను తొలగి ంచి నారు, చెప్పిన వెంటనే స్పందించిన గ్రామ సర్పంచ్ పంచరత్న మ్మకు గ్రామ ప్రజలు ఆదినారాయణ, రాజారెడినద, బీరప్ప, గంగులప్ప, గొద్దు వెలగల శ్రీనివాసులు, గువ్వల రమణ, సోమే వెంకటరమణ, సర్పంచుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం..



ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాల కరపత్రాలను అందజేస్తున్న పంచాయితీ సెక్రెటరీ వసుంధర..

నల్లచెరువు, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:

నల్లచెరువు మండలంలోని శుక్రవారం ఎంపిడిఓ శకుంతల ఆధ్వర్యంలో సచివాలయం 1నందు నిర్వహించే ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100రోజులు పూర్తయిన సందర్భంగా అభివృద్ధి పనులను గ్రామ ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంచుతూ వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం రవీంద్ర, పంచాయితీ సెక్రెటరీ సుందర, ఉబిచెర్ల పిఎస్ గంగాధర తదితరులు పాల్గొన్నారు.

## ఆవు, దూడ క్షేమం సకాలంలలో స్పందించిన పశువైద్య సమాయకులు - శభాష్ అంటున్న గ్రామ ప్రజలు



నోరులేని మూగజీవిని కాపాడిన పశు వైద్యసహాయకులు

తనకల్లు, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:

తనకల్లు మండలంలోని మల్లిరెడ్డపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోగల పెద్దపల్లి గ్రామంలో నివాసముంటున్న నరేంద్రరెడ్డి అనే రైతు తన పాడి పశువు ఉదయం 11గంటల నుండి ప్రసవ నొప్పులతో బాధపడుతుందని బొంతలపల్లి ప్రభుత్వ పశువైద్యశాలలో పనిచేస్తున్న పశువైద్య సహాయకులు పి.విజయ్కుమార్కు సమాచారం అందించారు. సమాచారం అందిన పలు నిమిషాలలో అక్కడికి చేరుకొని గంటన్నర పాటు శ్రమించి గర్భంలో పురి తిరిగి ఉన్న దూడను సరిచేసి సాధారణ ప్రసవం చేయడం జరిగింది. గత నాలుగు సంవత్సరాలుగా ఇదే ప్రాంతంలో పశుసంవర్ధక సహాయకులుగా పనిచేసి పదోన్నతి పై మరొక ప్రాంతానికి వెళ్ళినప్పటికి సమూహారం అందిన వెంటనే సకాలంలో స్పందించి ఆవు దూడను కాపాడి నందుకు గ్రామస్థులు వారికి కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేశారు.

## టిడిపిది పేదల సంక్షేమ ప్రభుత్వం

### - పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

అమడగూరు, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ పేదల సంక్షేమ ప్రభుత్వమని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పూలకుంట్లపల్లి పంచాయతీలో శుక్రవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిలు ప్రారంభించారు. ముందుగా ప్రభుత్వ పాఠశాలను ఎమ్మెల్యే తనిఖీ చేసి విద్యార్థులకు పాఠాలు అర్థమయ్యేలా బోధించారు. పాఠశాలకు సక్రమంగా హాజరు కావాలని అందరూ బాగా చదువుకుని మంచి ఉద్యోగం పొంది సమాజాభివృద్ధికి పాటుపడాలని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం కూటమి ప్రభుత్వం వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 3 వేల పెన్షన్ను 4 వేలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పెంచి అత్యంత సాహసోపేత నిర్ణయం తీసుకున్నారన్నారు. ల్యాండ్ టైటిల్యాక్ట్ రద్దు చేసి ప్రజల ఆస్తులకు ముఖ్యమంత్రి భద్రత కల్పించారన్నారు. ప్రతినెలా 1వతేదీన జీతాలు చెల్లింపు కార్యక్రమం చేపట్టారన్నారు. పేదల ఆకలి తీర్చడానికి అన్న క్యాంటీన్ల ద్వారా 5 రూపాయలకే కడుపు నిండా నాణ్యమైన భోజనం అందించే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. 1452 కోట్లు మంజూరు చేసి పంచాయతీలకు ప్రాణం పోసిన ప్రభుత్వం ఏదైనా వుందంటే అది చంద్రన్న కూటమి ప్రభుత్వమన్నారు. అమడగూరు మండలానికి ఉపాధి హామీ పథకం ద్వారా 3 కోట్లతో నిధులు మంజూరు అయ్యాయని ఇందులో కోటి మంజూరు చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణం చేస్తామన్నారు. గ్రామానికి స్మశానవాటిక, తాగునీటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.

జగన్పాలనలో ఉద్యోగులకు కనీసం జీతాలు ఇవ్వలేని దుస్థితి - మాజీ మంత్రి పల్లె

జగన్ పాలనలో అన్ని రంగాలను పూర్తిగా నిర్వీర్యం చేశారని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. కనీసం ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దుస్థితి గత ఐదేళ్లలో సాగిందన్నారు. అనంతరం పూలకుంట్లపల్లి గ్రామంలో 13 లక్షల రూపాయలతో సిసి రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రామనాథరెడ్డి, ఎంపిడిఓ మునెప్ప, పిఆర్ ఇంజనీర్ గుప్తా, సర్పంచు, టిడిపి నాయకులు, మండల కన్వీనర్ గోపాల్రెడ్డి, మాజీ మార్కెట్యార్డుచైర్మన్ కృష్ణమూర్తి, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్రెడ్డి, ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి కాలేనాయక్, మాజీ సర్పంచు కాంతమ్మ, రామనాయక్, కృష్ణారెడ్డి, రాజారెడ్డి, అధికారులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి



మొక్కలు నాటుతున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని తాడిపత్రి మున్సిపల్వైస్చైర్మన్ అబ్దుల్రహీం పేర్కొన్నారు. స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని 26, 29 వార్డుల్లో మొక్కలునాటే కార్యక్రమాన్ని చేపట్టా రు. ఇందులో భాగంగా 29వవార్డు లోని శివసాయి మందిరం వద్ద స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా గుడికి ఇరువైపులా దాదాపు వంద మొ క్కలు నాటారు. ఈ సందర్భంగా వైస్చైర్మన్ మాట్లాడుతూ ప్రజల్లో పర్యావరణపై అవగాహన కల్పించి మొక్కలను నాటి సంరక్షించేలా చైతన్యం తీసుకరావాలన్నారు. మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని మానవుని మనుగడకు వృక్షాలే ఆధార మన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని పరిరక్షిం చాలని ఆయన తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో 29వవార్డు కౌన్సిలర్ సుశీ లమ్మ, 26వవార్డు కౌన్సిలర్ షెక్షావలి, కోటా లక్ష్మిరెడ్డి, శానిటేషన్, ఎన్వి రాన్మెంట్ సెక్రటరీలు, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మండలస్థాయి క్రీడాపోటీలు ప్రారంభం



కబడ్డీని ప్రారంభిస్తున్న దృశ్యం

యాడికి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో శుక్రవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ను ఎంపిపి బొంబాయి రమేష్నాయుడు లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడల పట్ల మంచి నైపుణ్యం చూపించి రాష్ట్రస్థాయి నుండి జాతీయ స్థాయికి చేరుకోవాలన్నారు. యాడికి మండలానికి కీర్తిప్రతిష్ఠలు తీసుకరావాలని ఆకాంక్షించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని ఆటల పోటీల్లో పాల్గొని క్రీడాకారులను ఉత్తేజ పరిచారు. ఈ కార్యక్రమంలో సర్పంచు అనురాధ, ఉపసర్పంచు కాసా చంద్రమోహన్, మండల విద్యాశాఖాధికారి కాశెప్ప, ప్రధానోపాధ్యాయులు నాగన్న, ఎంపిటిసిలు అవుకు నాగరాజు, గొద్దుమర్రి రామమోహన్, వార్డు సభ్యులు గజ్జి బాలపెద్దయ్య, ఉన్నత పాఠశాల సిబ్బంది, పోలీసు సిబ్బంది మండలంలోని పలు ప్రైవేటు పాఠశాలల పిఇటిలు, విద్యార్థినీ, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన అధికారులు



మొక్క నాటుతున్న దృశ్యం

తాడిపత్రిరూరల్ సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో అధికారులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలన్నారు. అప్పుడే వాతావరణ కాలుష్యం తగ్గుతుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రంగారావు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఖర్చుతో గుంతలు పూడ్చిన కూచి ప్రసాద్నాయుడు



రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చిన దృశ్యం

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

పట్టణంలోని టైలర్స్ కాలనీలో డ్రైనేజి సమస్య కారణంగా రోడ్డుపై గుంతలు ఏర్పడగా వాహనదారులు పలుమార్లు కిందపడి ప్రమాదాలకు గురయ్యారు. ఇది గమనించిన టైలర్స్ కాలనీకి చెందిన కూచి ప్రసాద్నాయుడు స్పందించి సొంత ఖర్చుతో గుంతలకు మట్టిని తోలించి గుంతలను పూడ్పించి మానవత్వాన్ని చాటుకున్నారు. దీంతో కాలనీవాసులు, వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## తాడిపత్రి తహశీల్దార్గా బాధ్యతలు చేపట్టిన రజాక్



తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

తాడిపత్రి మండల తహశీల్దార్గా రజాక్వలి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఆయన తాడిపత్రికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టరేట్లో విధులు నిర్వహిస్తూ బదిలీపై తాడిపత్రి రావడం జరిగిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెడతామని ఆయన తెలియచేశారు.

## పిన్నేపల్లి పాఠశాలలో విద్యార్థులకు కంటి పరీక్షలు



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

యాడికి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

మండలంలోని పిన్నేపల్లి ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు శుక్రవారం కంటి పరీక్షలు నిర్వహించారు. జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్, జిల్లా సివిల్ సర్జన్ డాక్టర్ సైదన్న ఆదేశాల మేరకు తాడిపత్రి డివిజన్ జిపిఎంఒ మధుసూదన్రాజు విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఇందులో 44 మంది విద్యార్థుల్లో 7 మందికి అద్దాలు అవసరం వున్నట్లు గుర్తించారు. వారికి త్వరలోనే ఉచితంగా అద్దాలను అందచేస్తామన్నారు. అవసరమైన వారికి కంటి మందులను ఉచిత ంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి.వెంకట నారాయణ, ఎస్.గోవిందమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## 21 నుండి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



ఎంపిడిఓ వీర్రాజు

యల్లనూరు, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

మండలంలో ఈ నెల 21 నుండి 26వతేదీ వరకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ వీర్రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రభుత్వం వంద రోజుల్లో ప్రజలకు చేసిన అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులకు తెలియచేస్తాం న్నారు. ఈ కార్యక్రమానికి ఏదో ఒక పంచాయతీకి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ హాజరవుతారన్నారు. కావునా సచివాలయం సిబ్బంది ప్రతి పథకం యొక్క పూర్తి సమాచారంతో వుండాలని ఆయన తెలియచేశారు.

## శుభ్రత - పరిశుభ్రతపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

తాడిపత్రిరూరల్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

తాడిపత్రి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఆటో నగర్లో శుభ్రత - పరిశుభ్ర తపై శుక్రవారం అవగాహన కల్పిం చారు. భారత్ మిషన్ ప్రారంభమై 10 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత హీ సేవా 2024 కార్యక్ర మంలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా స్వభావ స్వచ్ఛత, సంస్కార స్వచ్ఛత, దేశమంతటా పరిశుభ్రతకు సంబంధి ంచిన కార్యక్రమాల్లో సమిష్టి కార్యాచరణ, పౌరుల భాగస్వామ్య స్ఫూర్తిని పునరుద్ధరించేందుకు తోడ్పాటు అందించాలన్నారు. అనంతరం స్వచ్ఛ భారత్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రీడాపోటీలు ప్రారంభం

పుట్లూరు, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో మండల స్థాయి క్రీడాపోటీలను ఎంఇఓ-1 శ్రీదేవి, ఎంఇఓ-2 ప్రేమకుమార్లు ప్రారంభించారు. ఇందులో భాగంగా అండర్-14, అండర్-17 విభాగాల్లోని బాలబాలికలకు ఈ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్జిఎఫ్ఐ క్రీడా పోటీలైన కబడ్డీ, ఖోఖో, యోగ, చెస్, బ్యాడ్మింటన్, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు వుంటుందని వారు విద్యార్థులకు సూచించారు. ఈ పోటీలను హెచ్ఎం విజయలక్ష్మి, పిడిలు మురళి, పక్కీరప్ప, జ్యోతి, పవన్కుమార్, మల్లేశ్వరమ్మలు పర్యవేక్షించారు.

## మట్కా స్థావరాలపై పోలీసుల దాడులు

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

పట్టణంలోని పలు మట్కా స్థావరాలపై శుక్రవారం పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ముగ్గురిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 55 వేల రూపాయలను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సిఐ సాయిప్రసాద్ తెలిపారు.

## పేకాటరాయుళ్ల అరెస్ట్ - రూ.1550 స్వాధీనం

తాడిపత్రిరూరల్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

మండలంలోని చుక్కలూరు గ్రామం వద్ద పేకాట ఆడుతున్న ముగ్గురిని శుక్రవారం అరెస్ట్ చేసినట్లు సిఐ శివగంగాధర్రెడ్డి తెలిపారు. జూదమాడుతున్నారన్న సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి ముగ్గురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 1550 రూపాయలను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

## తాడిపత్రి డిఎస్పిగా బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణుడు



బాధ్యతలు స్వీకరిస్తున్న డిఎస్పి

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

తాడిపత్రి డిఎస్పిగా రామకృష్ణుడు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఇంటెలిజెన్స్ విభాగం నుండి బదిలీపై తాడిపత్రి డిఎస్పిగా వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న డిఎస్పి జనార్ధన్నాయుడు అడిషనల్ ఎస్పిగా పదోన్నతిపై బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన డిఎస్పి మాట్లాడుతూ తాడిపత్రి సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా చూస్తానని ఆయన తెలియచేశారు.

## శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మండలంపూజ



శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామికి అభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం



హోమంలో పాల్గొన్న భక్తులు

పుట్లూరు, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

మండలంలోని అరకటవేముల గ్రామంలో వెలసిన స్వయంభు నల్లకొండ శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం జీర్ణోద్ధరణలో భాగంగా గత నెలలో ధ్వజ స్తంభ, శిఖర, యంత్రప్రతిష్ఠా మహోత్సవాలు నిర్వహించి మండలం రోజు లు పూర్తికావడంతో శుక్రవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీనరసిం హస్వామికి పంచామృతాభిషేకాలు, గణపతి, శ్రీలక్ష్మీనరసింహస్వామి, నవగ్రహ హోమం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి ఈ వేడుకల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యకర్తలు ఆర్.పెద్ద య్య (గడ్డంనాగ య్యపల్లి), గుత్తా రామచంద్రుడు (అమ్మలదిన్నె కొత్తపల్లి), గుత్తా మల్లయ్య (అమ్మలదిన్నె కొత్తపల్లి), ఎన్.వెం కటేశ్వర (గడ్డంనా గయ్యపల్లి), పాపంపల్లి పోలూరు నారాయణస్వామి, గ్రామపెద్దలు, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతే ఆరోగ్యం జీవన ప్రమాణాలకు మూల స్తంభం..

**ధర్మవరం రూరల్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**


శుభ్రం చేస్తున్న దృశ్యం

పరిశుభ్రత ఆరోగ్యం, జీవన ప్రమాణాలకు మూల స్తంభం అని ధర్మవరం శాసనసభ్యులు రాష్ట్ర విద్యా, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. పట్టణంలోని శివానగర్ ఐదో వార్డులో శుక్రవారం శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యాలయంలో మంత్రి కార్యాలయ సిబ్బంది, బిజెపి నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొని పరిసరాలను శుభ్రం చేయడంతో పాటు పచ్చదనాన్ని పెంచేందుకు మొక్కలను నాటారు. మంత్రి కార్యాలయ ఇన్‌చార్జ్ హరీష్‌మాట్లాడుతూ.. ఈకార్యక్రమం అత్యంత ప్రధాన్యత కలిగి నది, ఎందుకంటే పరిశుభ్రత అనేది ఆరోగ్యం, జీవన ప్రమాణాలకు మూల స్తంభంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంల ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వహించబడతాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది మంత్రి కార్యాలయ సిబ్బంది, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## సికె పల్లి తహశీల్దారుగా బాధ్యతలు చేపట్టిన సురేంద్ర కుమార్

**- మర్యాద పూర్వకంగా కలిసిన తెదేపా నాయకులు**

**చెన్నేకొత్తపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**


నూతన తహశీల్దారును సన్మానించిన టిడిపి నాయకులు

చెన్నేకొత్తపల్లి మండల తహశీల్దారు, ఏ.సురేష్ కుమార్ శుక్రవారం, నూతన తహశీల్దార్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న అమిత్ భాషను, సత్యసాయి జిల్లా కలెక్టర్ సూపరింటెండెంట్‌గా నియమించడంతో ఆయన బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా తెలుగుదేశం మండల కన్వీనర్ ముత్యాలరెడ్డి, మాజీ మండల కన్వీనర్‌రామకృష్ణారెడ్డి, వడ్డే దుర్గ, అంకె, అమరేంద్ర, ఏపి ఓబులేసు, ఎస్‌జే శంకర్‌లతోపాటు పలువురు తెలుగుదేశం నాయకులు నూతన తహశీల్దార్ సురేష్‌కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి బొకే అందజేశారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన

**- ఎర్రోనిపల్లిలో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ప్రోగ్రాం**

**చెన్నేకొత్తపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**


ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ప్రోగ్రాంను నిర్వహిస్తున్న దృశ్యం

మండల పరిధి లోని గంగినేపల్లి సచివాలయం పరిధి లోని ఎర్రోనిపల్లి గ్రామంలో శుక్రవారం వైద్య సిబ్బంది, సీజనల్ వ్యాధులపై అవగాహన, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ప్రోగ్రాము నిర్వహించారు. ఈ సందర్భంగా గంగినేపల్లి సబ్ సెంటర్ పరిధిలోని వైద్య సిబ్బంది గ్రామంలో, పర్యటించి, రోగులను పరీక్షించి వారికి ఉచితంగా మందులను అందజేశారు. అంతేకాకుండా గ్రామంలోని వీధులలో బ్లీచింగ్ పౌడర్‌స్ప్రే చేయించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది గ్రామ ప్రజలతో మాట్లాడుతూ.. గ్రామంలో మురుగు నీరు నిల్వలను ఉండకుండాచూసుకోవాలని సూచనలు ఇచ్చారు. రాత్రి వేళల్లో దోమ తెరలు ఉపయోగించుకోవాలని ఇళ్లల్లో వేపాకులతో పొగ పెట్టుకోవాలన్నారు. ఎక్కువ రోజులు నీటిని నిల్వ ఉంచకూడదన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే రోగాలు మీ చెంతకు రావాలని అన్నారు. జ్వరాలు ఏమైనా వస్తే సమీపంలోని గ్రామీణ హెల్త్ సెంటర్ వద్దకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. వైద్య పరీక్షలు చేసి రోగ తీవ్రతను బట్టి రెఫర్ చేసిన ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లి వైద్య సేవలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది వెంకటనారాయణ హెల్త్ సూపర్‌వైసోర్ సిహెచ్‌ఓ ఐశ్వర్య హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసులు, ఏఎన్‌ఎం కృష్ణమ్మ, రాజేశ్వరి ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ఘనంగా మహాలక్ష్మి పూజలు

**అగళి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**



పురాతన రత్నగిరిలో వెలిసిన కొల్లాపురి మహాలక్ష్మి అమ్మవారితోపాటు మండల కేంద్రమైన అగళిలో శుక్రవారం పురస్కరించుకుని మారెమ్మదేవతల మూల విరాట్‌లను వివిధ రకాల పూలతో వేప, అరటి, మామిడి ఆకులతో అలంకరించారు. అమ్మవారికి శుక్రవారం రోజు ప్రీతికరమైన రోజు కావున అమ్మకు పూజలు చేస్తే అంతా మంచే జరుగుతుందని భక్తుల విశ్వాసం, ముఖ్యంగా మహిళా భక్తులు అమ్మకు హారతులు పట్టి ప్రదక్షిణల అనంతరం గన్నేరు పూలతో అలంకరించినపూలను గుడిపైన చల్లారు. మహా మంగళ హారతి, పంచామృతాభిషేకం, తీర్థం పంపిణీ అనంతరం ఆలయ మండలివారు ఏర్పాటు చేసిన ప్రసాదాన్ని భక్తులు స్వీకరించారు.

## రాష్ట్ర ఉత్తమ సెరికల్చర్ రైతుగా ఎంపిక

**- ప్లాటినం జూబ్లీ సందర్భంగా కేంద్ర మంత్రుల నుంచి అవార్డు**


అవార్డు గ్రహీత చిదానంద

**అగళి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**

జిల్లాకే చిట్టచివరన ఉండే, రాజధాని అమరావతికి బహుదూరంలో ఉండే అగళి మండల సెరికల్చర్ సాగు చేస్తున్న రైతు ఉత్తమ సెరికల్చర్ రైతుగా ఎంపికవ్వడం పట్ల మండల రైతులు హర్షం వ్యక్తం చేశారు. అగళికి చెందిన చిదానంద బెస్ట్ సీడ్స్ కోకూనస్ ప్రొడ్యూసర్ అవార్డును కేంద్ర టెక్స్ టైల్ శాఖ మంత్రి గిరిజా శంకర్‌తోపాటు కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి కుమారస్వామి చేతులు మీదుగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా చే చిదానంద కర్ణాటక రాష్ట్రం మైసూరులో ఏర్పాటు చేసిన ప్లాటినం జూబ్లీ వేడుకల్లో వారి చేతులు మీదుగా అవార్డును పొందారు. సెరికల్చర్ సాగులో నూతన ఒరవడిని సృష్టించారని కార్యక్రమానికి హాజరైన వక్తలు అతనిసేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సెరికల్చర్ డైరెక్టర్ అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోండి- ఎపిడి లక్ష్మీనారాయణ

**గుడిబండ, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**

మండల పరిధిలోని మోరుబాగలు గ్రామ పంచాయితీలో జరుగుతున్న ఉపాధిహామీ పథకం పనులను ఎపిడి లక్ష్మీనారాయణ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధిహామీ పథకం పనులను కూలీలు సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్వావలబన సాధజంచాలని తెలిపారు. అలాగే ప్రతి కుటుంబానికి 100 రోజులు పని దినాలు కల్పించాలని, కూలీలకు పూర్తి వేతనాలు అందే విధంగా పనులను పరిశీలించాలని టెక్నికల్ అసిస్టెంట్ ఫీల్డ్ అసిస్టెంట్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్, కాచికుంట వెంకటేష్, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీకాంత్, ఉపాధిహామీ పథకం కూలీలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ప్రభుత్వ బాలుర పాఠశాల విద్యార్థులు ఎంపిక

**ధర్మవరం రూరల్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**


రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన ప్రభుత్వ బాలుర పాఠశాల విద్యార్థులు

అండర్-19 విభాగం బాలుర ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యం లో జరిగే టేబుల్ టెన్నిస్, అసోషియేషన్ ఆధ్వర్యంలో జరిగిన షూటింగ్ బాల్ విభాగముల ఉమ్మడి జిల్లా స్థాయిలో జరిగిన ఎంపికలో టేబుల్ టెన్నిస్ విభాగంలో పవన్ కుమార్ షూటింగ్ బాల్ విభాగంలో చరణ్‌కుమార్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల హెడ్‌మాస్టర్ శైలజా తెలిపారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ.. రాష్ట్రస్థాయిపోటీలకు కర్నూలులో జరిగే పోటీల్లో విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. అంతేకాకుండా రాష్ట్రస్థాయిలో కూడా నైపుణ్యాన్ని కనపరిచిఅర్హత సాధించాలని వారు తెలిపారు. అనంతరం హెడ్‌మాస్టర్ శైలజాతోపాటు హిందీ పండిట్ వేణుగోపాల్, వ్యాయామ ఉపాధ్యాయుడు నాగేంద్ర, పాఠశాల ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

## జూడోలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులు

**రామగిరి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**


ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులు

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 19న అనంతపురం గుడ్ చిల్డ్రన్స్ స్కూల్‌లో జరిగిన అండర్-14 కేటగిరిలో జూడో జిల్లా స్థాయి పోటీలలో ఉత్తమప్రతిభ కనబర్చి-25 కెజిల విభాగంలో జయసింహా-40 కెజిల విభాగంలో కావ్య రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావటం జరిగింది అని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయిని ఛామంతి తెలియజేశారు. 22 తేది నుంచి 24 వరకు తిరుపతిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో బాగా రానించి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగారత్న, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, గ్రామస్తులు విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు.

## ప్రభుత్వాసుపత్రి డిప్యూటీ సివిల్ సర్జన్‌గా డాక్టర్ ఎన్.వి.ఎస్.చౌదరి బాధ్యత స్వీకరణ


బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ ఎన్.వి.ఎస్.చౌదరి

**ఉరవకొండ, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**

ఉరవకొండ పట్టణంలోని 50 పడకల ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రి డిప్యూటీ సివిల్ సర్జన్ (జనరల్)గా డాక్టర్ ఎన్.వెంకటస్వామి చౌదరి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. నంద్యాల జిల్లా శ్రీశైలం సమీపంలోని సున్నిపెంటలో వైద్యాధికారిగా పనిచేస్తున్న ఆయన వివిధ కారణాలతో దీర్ఘకాలిక సెలవుపై ఉన్నారు. ఈ క్రమంలోనే ఆయన ఇదివరకు పనిచేసిన ఉరవకొండ ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో డిప్యూటీసివిల్‌సర్జన్‌గా బాధ్యతలుచేపట్టారు.డాక్టర్ ఎన్.వి.ఎస్. చౌదరికు ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## పర్యావరణాన్ని పరిరక్షించాలి

**గుత్తి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**


మొక్కలు నాటుతున్న దృశ్యం

కాలుష్యాన్ని నియంత్రించేందుకు మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని తద్వారా అనారోగ్యతీవ్రతను తగ్గించవచ్చని మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, కమీషనర్ జబ్బార్‌మియా పేర్కొన్నారు. స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కోట ప్రాంతంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా టిడిపి కన్వీనర్ ఎంకెచౌదరి, నాయకులుశీనా, పవన్,ప్రతాప్, తదితరులతో పాటు జనసేన, బిజెపి కార్యకర్తలు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాకుండా వాటి పరిరక్షణబాధ్యత తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డిఇ హేమచంద్ర, టిపిఎస్ మహబూబ్‌జాన్, మున్సిపల్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కుష్టువ్యాధి నివారణ సులభతరం

**-వైద్యాధికారి డాక్టర్ యల్లప్ప**

**గుత్తి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**


రోగులకు కిట్లు అందచేస్తున్న దృశ్యం

కుష్టువ్యాధి సంక్రమించిన రోగులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధునాతన వైద్య విధానంతో వ్యాధిని నయం చేయవచ్చని వైద్యాధికారి డాక్టర్ యల్లప్ప పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో పలువురు రోగులకు స్కానింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరువురికి పలమనేరులో శస్త్ర చికిత్స చేసేందుకు ఎంపిక చేశారు. నలుగురు రోగులకు కిట్లను అందచేశారు. శస్త్ర చికిత్స చేయించుకున్న వారికి వసతితో పాటు 8 వేల రూపాయలను ప్రభుత్వం అందచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎంఒ వెంకటేశ్వర్లు, పీటర్ రామచంద్ర, తదితరులు పాల్నొన్నారు.

## పాల్తూరులో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం

**విడపనకల్లు, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**


డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలోని పాల్తూరు గ్రామంలో శుక్రవారం ఉరవకొండ డివిజన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి భక్తుల కోదండరామిరెడ్డి ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి పురవీధుల్లో ప్రతి ఇంటికి తిరుగుతూ మహిళలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. వ్యాధులు రాకుండా ముందుజాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇంటింటికి తిరుగుతూ జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణపై కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎంపిహెచ్ఒ ఎం.త్యాగరాజు, హెల్త్ సూపర్‌వైజర్లు యశోదమ్మ, సుధాకర్, ల్యాబ్ టెక్నీషియన్ ఈశ్వర్‌నాయక్, ఏఎన్‌ఎంలు శ్రావణి, అనిత, కళావతి, సుబాన్‌బీ, నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి లడ్డు ప్రసాదంపై సిఎం చంద్రబాబు వ్యాఖ్యలు దారుణం..!

**- నిజంగా ఆరోపణలు ఉంటే సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జీతో విచారణ జరించాలి - విలేఖరులతో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రాకెట్ల వై.మధుసూదన్‌రెడ్డి**

**ఉరవకొండ, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**


విలేఖరులతో మాట్లాడుతున్న వై.మధుసూదన్‌రెడ్డి

ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వరస్వామి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా బాధ్యతాయుతమైన ముఖ్యమంత్రి స్థానంలోవున్న చంద్రబాబు నాయుడు లడ్డు ప్రసాదం గూర్చి మాట్లాడటం దారుణమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రాకెట్ల వై.మధుసూదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ఎంతో పవిత్రత కల్గిన శ్రీవారి లడ్డు ప్రసాదంలో నెయ్యికు బదులు నాణ్యత లేని అపవిత్రమైన సరుకులు వాడారని టీటీడీ పరీక్షల్లో తేలిందని స్వయంగా ముఖ్యమంత్రి మాట్లాడటంవల్ల భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. నిజంగా అలాంటిదే జరిగివుంటే సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జీతో సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలనిగాని ఇలా మాట్లాడి చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేయరాదన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకివచ్చి 100 రోజులు పూర్తి అయినా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు చేయకపోవడంపై ప్రజలు ప్రశ్నించరాదని, ప్రజలు ప్రభుత్వ వైఫల్యంపై కాకుండా ఇతర విషయాలపై చర్చించుకోవాలన్న ఉద్దేశంతోనే శ్రీవారి లడ్డు ప్రసాదంపై సీయం చంద్రబాబు మాట్లాడుతున్నారని ఆరోపించారు. తనకు రాజకీయాల్లో 42 సంవత్సరాల అనుభవం ఉందని చెప్పుకునే చంద్రబాబు ఇలా మాట్లాడటం సరైంది కాదన్నారు. ప్రతిరోజు లక్ష మందికిపైగా వెంకటేశ్వరస్వామిను దర్శించుకొని లడ్డు ప్రసాదాన్ని ఎంతో పవిత్రంగా భావించి కళ్లకు అద్దుకొని స్వీకరిస్తారని సీయం వ్యాఖ్యలవల్ల లడ్డు ప్రసాదం విశిష్టతను దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు.

## తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడేలా కుట్ర..!

**-నింబగల్లు సీపీడబ్ల్యూ స్కీమ్ ట్రాన్స్‌ఫార్మర్ తీగలు కట్‌చేసిన దుండగులు -రా వాటర్ స్టార్టర్ పెట్టె షాట్ చేయడంతో కాలిపోయిన మోటార్లు**

**ఉరవకొండ, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**


స్టార్టర్ బాక్సులో తీగలు షాట్ చేసిన దృశ్యం,


రా వాటర్ పంప్‌హౌస్‌లో కాలిపోయిన మోటారు

ఉరవకొండ పట్టణంతోపాటు 7 గ్రామాల ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడేలా కొందరు కుట్ర చేసినట్లు తెలుస్తోంది. నింబగల్లు గ్రామంవద్ద గల సీపీడబ్ల్యూ స్కీమ్‌కు చెందిన హెచ్‌ఎల్‌సీ కాలువ నుండి సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లోకి తాగునీటిని పంపింగ్ చేయడం కోసం కాలువ గట్టుపై ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ తీగలతోపాటు రా వాటర్ పంపింగ్ స్టేషన్‌లోని స్టార్టర్ పెట్టెను షాట్ చేయడంతో అక్కడున్న రెండు విద్యుత్ మోటార్లు కాలిపోయినట్లు తెలుస్తోంది. నీటి పంపింగ్ కోసం ఉదయాన్నే రా వాటర్ పంపింగ్ కేంద్రంవద్దకు వెళ్లిన కొందరు సీపీడబ్ల్యూ స్కీమ్ కార్మికులు, ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బంది ఈ విషయాన్ని గమనించి అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. ఉరవకొండ పట్టణానికి ప్రస్తుతం ఐదారు రోజులకు ఒకసారి నీటి సరఫరా జరుగుతుండగా దుండగుల దుశ్చర్య కారణంగా సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లోకి నీటి పంపింగ్ ఆగిపోయి ప్రజలు మళ్లీ తాగునీటి కోసం కష్టాలు పడే పరిస్థితులు నెలకొంటున్నాయి. దుర్చర్యకు పాల్పడిన వారెవరో గుర్తించి వారిని పోలీసులకు అప్పగించి ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలుగకుండా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంది.

## కేటిఎస్‌లో స్వచ్ఛతా హీ సేవ

**రాయదుర్గం రూరల్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:**



స్వచ్ఛతా హీ సేవ నిర్వహిస్తున్న విద్యార్థులు..

పట్టణ సమీపంలోని స్థానిక కేటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు శుక్రవారం రాయదుర్గం పట్టణానికి చెందిన బీసీ వెల్ఫేర్ వసతి గృహాల్లో పరిసరాల పరిశుభ్రత అవసరాన్ని వివరించారు. అలాగే ప్రతి విద్యార్థి దురలవాట్లకు దూరంగా ఉండి స్వచ్ఛమైన వ్యక్తిత్వంతో తన జీవితాన్ని అందంగా తీర్చిదిద్దుకోవడంతో పాటు సమాజంలో బాధ్యత కలిగిన పౌరునిగా విలువలు కలిగిన వ్యక్తులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. నాలవ రోజు కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రాంగణంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.రఘురాంమూర్తి నేతృత్వంలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మొక్కలు నాటడం జరుగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్సిసి సీటిఓ కిరణ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆపీసర్లు డి.నారాయణ, జి.కోదండరాములు, దొడ్డ నాగప్ప, ఎన్‌సిసి క్యాడేట్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ గంగాధర్, వెనకబడిన తరగతుల వసతి గృహాల వార్డెన్లు కుళ్లాయిస్వామి, అరుణకుమారి, సతీష్, కళాశాల అధ్యాపకులు విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పల్లెను ప్రగతిబాట పట్టిస్తున్న గొప్ప నాయకుడు చంద్రబాబు

**మడకశిర టౌన్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**


ప్రతి గడపకు వెళ్లి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని ఆమిదాల గుంది గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి పాల్గొన్నారు. శుక్రవారం ఆమిదాల గొంది గడపగడపకు వెళ్లి గ్రామంలో వంద రోజుల్లో పించన్లు రూ.4వేలకు పెంపు, మెగా డీఎస్సీ ప్రకటన, పేదలకు ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లు, తాగునీటి సమస్య పరిష్కారానికి ఎన్టీఆర్ సుజల ప్రసవంతి తాగునీటి పథకం ఏర్పాటు తదితర ఎన్నో ప్రజా ప్రయోగ కార్యక్రమాలు ప్రవేశ పెట్టామని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత వైకాపా ప్రభుత్వంలో పంచాయితీలకు ఒక్క రూపాయి ఇవ్వకపోవడంతో పంచాయితీ వ్యవస్థ నిర్వీర్యం చేశారన్నారు. వంద రోజుల్లో తెలుగు జిల్లా కోసం తెలుగుదేశం హయాంలో మడకశిర నియోజకవర్గానికి రాళ్లపల్లి, రత్నగిరి రిజర్వాయర్లు, వక్క మార్కెట్ మంజూరు, మడకశిరను పారిశ్రామిక హబ్ ఏర్పాటుకు నాంది పలకడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, మాజీ ఎంపిపి కోట్ల రంగే గౌడ్, ప్రభుత్వ ఆసుపత్రి మెంటర్ మంజునాథ్, భాస్కర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్‌కార్డు సేవలను సద్వినియోగం చేసుకోండి

**గుడిబండ, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**

గుడిబండ పోస్టాఫీస్‌లో ఆధార్‌కార్డుకు సంబంధజంచిన అన్ని సేవలను అందించడం జరుగుతుందని ఈ సేవలను ఈ పోస్టాఫీస్ పరిధిలో ఉన్న వినియోగదారులే గాక ఇతరులు కూడా సద్వినియోగం చేసుకోవచ్చుని గుడిబండ తపాలా సబ్ పోస్ట్ మాస్టర్ సుదర్శన్, ఎక్సిక్యూటివ్ అధికారి సి.నింగేశ్వర్ తెలిపారు. ఆధార్‌కార్డులో పేర్లు, పుట్టిన తేదీలు, మార్చుకోవాలనే వారు తప్పనిసరిగా 10వ తరగతికి సంబంధించిన మార్కుల కార్డు కానీ లేదా బర్త్ సర్టిఫికెట్ కానీ, తప్పనిసరిగా తీసుకొని రావాలని, అదే విధంగా 5 సంవత్సరాలలోపు వయస్సున్న పిల్లలు పుట్టిన తేది సర్టిఫికెట్‌ను తీసుకురావాలని, తల్లి దండ్రి ఆధార్‌కార్డు ఫోన్ నెంబర్ తీసుకురావానలి తెలిపారు. 5 సంవత్సరాలలోపు వయస్సున్న చిన్నారులకు ఐరిష్ కెమెరా ద్వారా ఆధార్‌కార్డులు తీయడం జరుగుతుందని కావున ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పురుగుల మందు తాగి యువకుడు మృతి

**డి.హీరేహాళ్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:**


మృతి చెందిన హనుమంతరాయ

మండలంలోని లింగమనహళ్లి గ్రామానికి చెందిన హనుమంతరాయ(29) గురువారం ఉదయం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు చేసుకున్నాడు. ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు మృతుడు హనుమంతరాయ గత ఐదు సంవత్సరాల నుండి కడుపునొప్పితో బాధపడుతూ ఉండేవాడని, ఆ నొప్పి భరించలేక తల్లితో పొలం వద్దకు పోయివస్తానని చెప్పి గురువారం ఉదయం పొలంలోకి వెళ్లి పురుగుల మందు తాగి ఆ నొప్పి తట్టుకోలేక ఆదే గ్రామంలో ఉన్న తన చెల్లెలు తిప్పమ్మ ఇంటి దగ్గరికి వచ్చి పురుగుల మందు తాగినానని చెప్పడంతో అతని తల్లి సుగ్గలమ్మ, తండ్రి బళ్లారి లోని విమ్స్ ఆసుపత్రికి తీసుకుపోయి చికిత్స చేయించరాని, అయితే గురువారం రాత్రి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఆయన తెలిపారు. మృతుడి తల్లి సుగ్గలమ్మ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు.

## వివోఏలకు ప్రాజెక్టుపై శిక్షణ కార్యక్రమం

**కనగానపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**


మాట్లాడుతున్న ఏపిఎం హేమలత, ట్రైనర్ మదర్‌సాబ్

మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో శుక్రవారం వివోఏలకు శిక్షణ కార్యక్రమాన్ని ఏపిఎం హేమలత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ట్రైనింగ్ అధికారిమదర్ సాబ్ కొత్తగా ఎన్నికైన వివోఏలకు ప్రాజెక్టు కార్యక్రమాలపై అలాగే పుస్తక నిర్వహణ, ఆన్‌లైన్ యాప్‌లపై వారికి శిక్షణ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిసిలు చంద్రచారి, సుగుణమ్మ, అంజన్నప్ప, రాయప్ప,మండల సమైక్య అధ్యక్షురాలు నల్లమ్మ, వివోఏలు, యానిమేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## అట్రాసిటి కేసుల్లో చట్టప్రకారం వ్యవహరించండి

**- జిల్లా ఎస్‌పి వి.రత్న**



పోలీస్ అధికారులతో సమీక్షిస్తున్న ఎస్‌పి వి.రత్న

**పుట్టపర్తి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**

ఎస్‌సి,ఎస్‌టి అట్రాసిటి కేసుల్లో చట్టబద్ధంగా వ్యవహరించి ఫిర్యాదు అందిన వెంటనే పోలీసుస్టేషన్‌లలో కేసులు నమోదయ్యేలా చూడాలని శ్రీసత్యసాయిజిల్లా ఎస్‌పి వి.రత్న ఆదేశించారు. శుక్రవారం శ్రీసత్యసాయి జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్‌సి, ఎస్‌టి, మిస్సింగ్ కేసులపై పుట్టపర్తి, పెనుకొండ, కదిరి, ధర్మవరం, హిందూపురం సబ్ డివిజన్ల పరిధిలో నమోదైరన, దర్యాప్తులో ఉన్న ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ, మిస్సింగ్ కేసులపై సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ, అట్రాసిటీ కేసుల్లో దర్యాప్తు నిర్వహించే డిఎస్‌పి స్థాయి అధికారులు విధిగా సంఘటనా స్థలాలను సందర్శించి ప్రత్యక్ష సాక్షులను విచారించాలని, కేసుల దర్యాప్తును 60 రోజుల్లోపు పూర్తి చేసి నిందితులపై అభియోగపత్రాలను న్యాయ స్థానాల్లో దాఖలు చేయాలన్నారు. కేసుల దర్యాప్తులో పెండింగ్ కారణాలను పరిశీలించి, ఆయా అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, నేరారోపణ, న్యాయ స్థానంలో నిరూపణ చేసేందుకు అవసరమైన ప్రధాన సాక్షులను విచారణ చేయాలని, సాంకేతిక ఆధారాలను సేకరించాలని, ధృవపత్రాలను సంబంధిత రెవెన్యూ, మెడికల్ అధికారులు, ఫోరెన్సిక్ ల్యాబ్‌ల నుండి త్వరితగతిన పొందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అభియోగపత్రాలు తయారు చేయుటలో న్యాయనిపుణుల సలహాలు, సూచనలు తీసుకోవాలని అట్రాసిటీ కేసులకు సంబంధించిన పలు సూచనలు, దిశనిర్దేశం చేశారు. సివిల్ రైట్స్ డే ద్వారా ఎస్‌సి, ఎస్‌టి కాలనీల్లో గ్రామసభలు నిర్వహించి చట్టాలపై వారికిఅవగాహన కల్పించాలని, బాలికలు, మహిళలు, యువకులు మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అత్యధిక ప్రాధాన్యతతో వాటిని విచారించి అదృశ్యమైన వారి జాడ తెలుసుకోవాలన్నారు. ఫోక్సో కేసులు పెండింగ్‌కు గల కారణాలను ఎస్‌పి ఆరా తీశారు. జిఆల్లలో రౌడీషీటర్లు, హత్యకేసులు వంటి వాటిపై సమీక్షించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎస్‌పితో పాటు అడిషనల్ ఎస్‌పి ఆర్ల శ్రీనివాసులు, డిఎస్‌పిలు కె.వి.మహేష్, శ్రీనివాసులు, శివనారాయణ స్వామి, డిటిఆర్‌బి సిఐ సతీష్, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

**బాధితులుంటే ఫిర్యాదు చేయండి :** ఓసిగా ఎసి తీసుకెళ్ళిన సిఐ...ఇప్పటి వరకు స్పందించని పరిస్థితి... అంటూ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న విషయంపై శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి వి.రత్న విచారణకు ఆదేశించారు. ఇందుకు సంబంధించి బాధితులు ఎవరైనా ఉంటే నేరుగా జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఫిర్యాదు చేయవచ్చన్నారు. బాధితులతోపాటు సాక్షులెవరైనా ఉంటే ఫిర్యాదు చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.

## ఘనంగా హిందీ దివస్ కార్యక్రమం

**అమరాపురం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**


మాట్లాడుతున్న ఎంఇఒ

మండలంలోని హలుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ దివస్ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమరాపురం మండల విద్యాధికారి రాఘవయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మన జాతీయ భాష అయిన హిందీ దేవనాగరి లిపి అని విద్యార్థులు అందరూ హిందీని బాగా నేర్చుకుని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు మెరుగుపర్చుకోవాలని తెలిపారు. హిందీభాష యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఈశ్వరయ్య, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# హత్యకేసులో ముద్దాయిలు అరెస్ట్

కొత్తచెరువు,సెప్టెంబర్ 20, ప్రభాతవార్త


వివరాలు వెల్లడిస్తున్న అదనపు ఎస్‌పి ఆర్ల శ్రీనివాసులు

మండల కేంద్రమైన కొత్తచెరువులో ఈ నెల 11వ తేదిన నెహ్రూ నగర్ సివార్లలోని ఇటుకల భట్టీల వద్ద మీర్జాపురం గ్రామానికి చెందిన బి.నరసింహులు కుమారుడు గంగాద్రి హత్య గావించిన విషయం విధితమే. జిల్లా ఎస్‌పి వి.రత్న ఉత్తర్వుల మేరకు జిల్లా అదనపు ఎస్‌పి ఆర్ల శ్రీనివాసులు ఆదేశాల మేరకు ఈ కేసులోని ముద్దాయిలను అనతికాలంలో కొత్తచెరువు అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్ సిఐ ఇందిర నేతృత్వంలో పోలీస్ సిబ్బంది ఛేదించారు. ఈ మేరకు శుక్రవారం కొత్తచెరువు యుపిఎస్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అదనపు ఎస్‌పి ఆర్ల శ్రీనివాసులు, కొత్తచెరువు సిఐ ఇందిర, పుట్టపర్తి రూరల్ సిఐ సురేష్‌లతో కలసి కేసు వివరాలను వివరించారు. మృతుడి చెల్లెలు చందన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొత్తచెరువు అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్ నందు క్రైం నెంబర్ 123/2024 అండర్ సెక్షన్ 103(1) బిఎన్ఎస్ యాక్ట్ క్రింద నమోదు చేయడం జరిగిందన్నారు.

ఈ విషయమై విచారణ చేయగా మృతుడు గంగాద్రి కొత్తచెరువుకు చెందిన పెరవలె లక్ష్మిదేవి అలియాస్ భారతి అనే మహిళతో వివాహేత సంబంధం పెట్టుకొని ఆమె తన భార్య అంటూ తరచూ వేధింపులకు గురి చేస్తుండడంతో ఆమె విసిగి పోయి కుటుంబ సభ్యుల వద్ద బాధపడగా, ఆమె తల్లి నరసింహప్పగారి రత్నమ్మ, తమ్ముడు శంకర్ రెడ్డిలు గంగాద్రిని కట్టెలతో కొట్టి చంపివేసినట్లు తెలిపారు.

వీరిని శుక్రవారం మధ్యాహ్నం 02:45 గంటలకు ముగ్గురు ముద్దాయిలను అరెస్ట్ చేసినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి వి.రత్న విచారణలో మరియు ముద్దాయిలను పట్టుకోవడంతో చాకచక్యంగా వ్యవహరించిన కొత్తచెరువు యుపిఎస్ ఇన్‌స్పెక్టర్ ఎం.పి.ఇందిర, వారి సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించి రివార్డులకు సిఫార్సు చేసినట్లు ఎఎస్‌పి ఆర్ల శ్రీనివాసులు తెలియజేశారు.

## చట్టాలపై అవగాహన


చట్టాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

చెన్నేకొత్తపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

టింబక్టు కలెక్టివ్ ఆర్థిక సహకారంతో మహాశక్తి సమైక్య ఆధ్వర్యంలో ఆదిశక్తి సొసైటీ అధ్యక్షురాలు, అశ్వర్థమ్మ, కార్యనిర్వహణ అధికారి ఈ శ్రీ కవిత ఆధ్వర్యంలో, మ ండల, పరిధిజలోని గొల్లవాండ్లపల్లి గ్రామంలో ఆదిశక్తి సొసైటీ ఉచిత సేవా సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అందులో ముఖ్యంగా బాల్య వివాహాలు, మద్యం తాగటం వల్ల మహిళలు గృహ హింసకు గురవుతున్నారని, ఆదిశక్తి సొసైటీ సిబ్బంది నాటిక రూపంలో పాల్గొనన మహిళలకు అవగాహన కల్పించారు. అలాగే చట్టాలపై అవగాహన క ల్పిస్తూ హింసకు గురవుతున్న ప్రతి మహిళా చట్టం ద్వారా హింసను ఏ విధంగా తగ్గించుకోవాలి అని మహిళలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ కవిత, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ గౌరీ, అసోషియేట్ పావని, అలాగే రామగిరి మహిళా శక్తి సొసైటీ సీఈఓ కాంచన, కొత్తచెరువు అండ్ పుట్టపర్తి మండలం సీఈఓ జ్ఞానేశ్వరి, టీం సభ్యులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం

కంబదూరు, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త


పట్టుకున్న మద్యాన్ని నింధితున్ని చూపుతున్న పోలీసులు

కంబదూరు మండలం చెర్లోపల్లి గ్రామంలో అక్రమంగా కర్ణాటక మద్యం విక్రయిస్తున్న ఎరుకుల వెంకటేష్‌ను అరెస్టు చేసినట్లు ఎస్సై ఆంజినేయులు తెలిపారు. అతని వద్ద నుంచి 47 కర్ణాటక మద్యం పాకెట్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

## ప్రేమికునిపై దాడి చేసిన అమ్మాయి తరుపు బంధువులు

గోరంట్ల, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త


ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడు

గోరంట్ల మండలం పాలసముద్రం పంచాయతీ పరిధిలోని బొల్లాలచెరువు గ్రామానికి చెందిన బోయ సురేష్‌పై అదే గ్రామానికి చెందిన కొంతమంది దాడి చేయగా గోరంట్ల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. బాధితులు సురేష్ వివరాల మేరకు ఇలా వున్నాయి. సురేష్ ఇదే గ్రామానికి చెందిన ఓ అమ్మాయితో ప్రేమలో పడ్డాడు. ఈ సంఘటనపై అమ్మాయి తరుపు బంధువైన చిన్నాన్న అనే వ్యక్తి అనేకమార్లు సురేష్‌ను మందలించినా మార్పు రాలేదని శుక్రవారం పాలసముద్రం సమీపంలో సురేష్ వుండగా అమ్మాయి తరుపు బంధువులు దాడి చేసి గాయపరిచినట్లు బాధితుడు తెలిపాడు. గాయపడిన సురేష్ గోరంట్ల ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ సంఘటనపై పూర్తి వాస్తవ విషయాలు తెలియాల్సి వుంది.

## జైభీమ్ వినాయక యూత్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం వేడుకలు


వినాయక నిమజ్జనం దృశ్యం

అమరాపురం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

మండలంలోని హలుకూరు గ్రామంలోని అంబేద్కర్‌కాలనీ వద్ద జైభీమ్ వినాయక యువక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీవినాయకుని నిమజ్జనం వేడుకలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా వరసిద్ధి వినాయకునికి విశేషపూజలు నిర్వహించి అనంతరం వివిధ రకాల విద్యుత్ దీపాలతో అలంకరించిన ట్రాక్టర్‌లో వినాయకుని విగ్రహాన్ని ఉంచి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నృత్యాలు చేస్తూ స్వామివారి నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు. హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమంతో పాటు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## విద్యుత్‌షాక్‌తో సర్వే అసిస్టెంట్ మృతి

అమరాపురం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త


మృతి చెందిన సర్వే అసిస్టెంట్

మండలంలోని వలస గ్రామ సచివాలయంలో సర్వే అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న తమ్మడేపల్లి పవన్‌కళ్యాణ్ గురువారం సాయంత్రం విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందినట్లు


పరామర్శిస్తున్న ఎమ్మెల్యే, మాజీ ఎంఎల్‌సి

కుటుంబసభ్యులు తెలిపారు. పవన్‌కళ్యాణ్ ఇంటి వద్ద విద్యుత్ పనులు చేస్తున్న సమయంలో షాక్‌కు గురైనట్లు అదే సమయంలో తన పక్కనే ఉన్న తల్లి నాగమ్మ తన కుమారునికి విద్యుత్ షాక్ కొట్టిందని వెళుతూ కిందపడడంతో తక్షణం చుట్టుపక్కల వారు అతన్ని మడకశిర ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటికే పవన్‌కళ్యాణ్ మృతి చెందినట్లు డాక్టర్లు తెలియచేశారు. అపస్మారకస్థితిలో వున్న తల్లిని మెరుగైన వైద్యం కోసం హిందూపురంకు తరలించినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎంఎల్‌సి గుండుమల తిప్పేస్వామి ఆసుపత్రి వద్దకు చేరుకుని పవన్‌కళ్యాణ్ భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రభుత్వ పరంగా మృతుని కుటుంబానికి చేయూతనందిస్తామన్నారు. మండలంలోని రెవెన్యూ అధికారులు, సచివాలయం సిబ్బంది భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తమ్మడేపల్లి విద్యుత్‌శాఖ అధికారి సిద్ధేశ్వర సంఘటనను పరిశీలించి జరిగిన తీరును ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. ఎఎస్ఐ రామాంజినేయులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మృతునికి నివాళులు అర్పించిన వైకాపా నాయకులు

అమరాపురం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త


నివాళులు అర్పిస్తున్న వైకాపా నేతలు

మండలంలోని తమ్మడేపల్లి గ్రామానికి చెందిన సర్వే అసిస్టెంట్ పవన్‌కళ్యాణ్ విద్యు త్‌షాక్‌తో మృతి చెందడంతో వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అమరా పురం గ్రామ సర్పం చు వాగేష్, తమ్మడేపల్లి సర్పంచు సదానందగౌడలు భౌతికకాయానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## నేడు గడేకల్లులో జనంబాట కార్యక్రమం

విడపనకల్లు, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

మండలంలోని గడేకల్లులో శనివారం నిర్వహించే జనంబాట కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక శాఖామంత్రి పయ్యావుల కేశవ్ హాజరవుతున్నట్లు తేదేపా మండల కన్వీనర్ బిచి చిన్నమారయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల టిడిపి నాయకులు, జనసేన పార్టీ, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని ఆయన కోరారు.

## మత్తు పదార్థాలు ఆరోగ్యానికి హానికరం



మాట్లాడుతున్న డాక్టర్ విశ్వనాథరెడ్డి

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

నగరంలో రాంనగర్‌లోని సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ పక్కన ఉన్న బిసి బాలికల కళాశాల హాస్టల్‌లో శుక్రవారం సాయంత్రం మత్తు పదార్థాల వాడకం ఆరోగ్యానికి హానికరమనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిసివెల్ఫేర్ డిడి కుష్బూ కొరారి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అనంతపురం 4వ పట్టణ పోలీస్‌స్టేషన్ సిఐ కె.సాయినాథ్ మాట్లాడుతూ.. మత్తుపదార్థాలు వాడకం అనేది చాలా ప్రమాదకరమని హెచ్చరించారు. మత్తువల్ల జీవితాలు నాశనం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నగరూరు రసూల్, డాక్టర్ ఎం.బాలాజీనాయక్, డాక్టర్ వెంకటలక్ష్మి, ఎన్‌సిసి ఆఫీసర్ డాక్టర్ రంగనాథ్, జూటూరు రమేష్, తాడిపత్రి అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ రంగమ్మ, వార్డెన్లు ఉషా, రాజేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐదు కొత్త తరం పంట ఉత్పత్తులను విడుదలచేసిన శ్రీరామ్ ఫార్మ్ సొల్యూషన్స్



కొత్తతరం పంట ఉత్పత్తులను విడుదల చేస్తున్న దృశ్యం

అనంతపురం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త బ్యూరో

డిసిఎం శ్రీరామ్ లిమిటెడ్యొక్క విభాగం, శ్రీరామ్ ఫార్మ్ సొల్యూషన్స్, తమ నూతన పంట రక్షణ స్పెషాలిటీ ప్లాంట్ న్యూట్రీషన్ ఉత్తర్వులను విడుదల చేసిందని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, బిజినెస్ హెడ్ సంజాయచ్చాబ్బరు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయ ఆవిష్కరణల సరిహద్దులను శ్రీరామ్ ఫార్మ్ సొల్యూషన్స్ అధిగమిస్తూనే ఉందన్నారు. ఈ కొత్త ఉత్పత్తి ఆవిష్కరణలు పెంపకం దారులు అభివృద్ధి చెందుతున్న అవసరాలను పరిష్కరించే స్థిరమైన వ్యవసాయ పద్దతులను నడిపే అత్యాధినిక పరిష్కారాలతో సాధికారతకు కల్పించడానికి కంపెనీ నిబద్దతకు అనుగుణంగా ఉంటాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని హోటల్ మినర్వా గ్రాండ్, విజయవాడలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ వినూత్న పరిష్కారాల ఆవిష్కరణ కార్యక్రమానికి ఈ ప్రాంతానికి చెందిన ప్రముఖఛానెల్ భాగస్వాములు హాజరయ్యారు. తన క్రిమిసంహారక పోర్ట్ ఫోలియోను బలోపేతం చేయడానికి, ప్రపంచంలో ఆవిష్కరణలతో రాణిస్తున్న కంపెనీల భాగస్వామ్యంతో కలిసి శ్రీరామ్ సైషో, శ్రీరామ్ క్రోన్, శ్రీరామ్ ట్రెక్స్నర్‌లను విడుదలచేసింది. ఈ శక్తివంతమైన క్రిమి సంహారకాలు వరుస పంటలు, ఉద్యాన పంటలలో ఎక్కువగా కనిపించే రసం పీల్చే, ఆకు నమిలే పురుగుల నుంచి మెరుగైన పంట రక్షణను అందించడానికి పేటెంట్ పొందిన సాంకేతికతలతో సూక్ష్మంగా రూపొందించబడ్డాయి. ప్రతిఘటన అభివృద్ధి తగ్గించడానికి రూపొందిచబడిన ఈ ఉత్పత్తులు ఆరోగ్యకరమైన పంటలను అధజకదిగుబడులను ప్రోత్సహిస్తాయన్నారు.

## రాయలసీమ ఉద్యమ నేత వేణుగోపాల్‌రెడ్డి గుండెపోటుతో మృతి

అనంతపురం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త బ్యూరో


వేణుగోపాల్‌రెడ్డి (ఫైల్‌ఫోటో)

రాయలసీమ ఉద్యమ నేత, కుందూ పోరాట సమితి అధ్యక్షుడు కామిని వేణుగోపాల్‌రెడ్డి శుక్రవారం సాయంత్రం గుండెపోటుతో నంద్యాల జిల్లా తన స్వగ్రామం కొవెలకుంట్లలో చనిపోవడం జరిగిందని రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ అధ్యక్షులు నాగార్జున రెడ్డి తెలిపారు. రాయలసీమ ఉద్యమానికి ఆయన చేసిన సేవలు అపారం అన్నారు. వేణుగోపాల్‌రెడ్డి మ1తి పట్ల ఆయన సంతాపం వ్యక్తం చేశారు.

## 6 మంది పేకాట రాయుళ్లు అరెస్టు రూ.23,100 నగదు స్వాధీనం

అనంతపురం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త ప్రతినిధి

అనంతపురం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి ప్రతాప్ ఆదేశాల మేరకు అనంతపురం 2వ పట్టణ పోలీస్‌స్టేషన్ ఇన్స్‌పెక్టర్ ఎం.శ్రీకాంత్ సిబ్బందితో కలిసి శుక్రవారం నాయక్ నగర్ బయలు ప్రదేశంలో గల కంపచెట్లలో పేకాట ఆడుతున్న 06 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి 23,100 నగదు స్వాధీనం చేసుకుని 52 పేక ముక్కలను సైతం స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు అనంతపురం 2 టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్ తెలియజేశారు.

## విద్యార్థులకు అవగాహన కార్యక్రమం


మాట్లాడుతున్న పోలీసులు

అనంతపురం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్తప్రతినిధి

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు 4వ, 2 పట్టణ పోలీస్‌స్టేసన్ ఆధ్వర్యంలో స్థానిక రాంనగర్‌లోని బిసి వెల్ఫేర్ బాలికల హాస్టల్‌లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ కనుమూరి సాయినాథ్, శ్రీకాంత్‌ల ఆధ్వర్యంలో పలు అంశాలపై చైతన్యంచేసిన పోలీసులు, ఫోకో స్ యాక్టు, పిల్లల భద్రత, బాల్య వివాహాలు-అనర్థాలు, ఈవ్ టీజింగ్, డయల్-100, రహదారి భద్రత, గుడ్‌టచ్ బ్యాడ్ టచ్, సోషల్ మీడియా, సైబర్ నేరాలపట్ల తీసుకోవాల్సిఐన జాగ్రత్తలపై సిఐ తెలియజేశారు.

## స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా పోటీలు


విద్యార్థులకు క్రీడలను నిర్వహిస్తున్న దృశ్యం

చెన్నేకొత్తపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

మండల కేంద్ర మైన చెన్నేకొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో శుక్రవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండ ల స్థాయి, విద్యార్థిని, విద్యార్థులకు, క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు పిడిలు నల్లప్ప, విజయనిర్మల తెలిపారు. ఈ నెల 11న స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్ మిస్ ఓబులమ్మ అధ్యక్షతన మండలంలోని అన్ని పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు సమావేశం నిర్వహించారు. మండ ల స్థాయి పోటీలలో అండర్-14, అండర్-17 బాలికలకు 20న శుక్రవారం క్రీడా పోటీలను నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన క్రీడా పోటీలలో, చెన్నేకొత్తపల్లి, ఆదర్శ పాఠశాల, బాలికలు, అండర్ 14, అండర్-17, కబడ్డీ పోటీలలో విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా ఇదే తలగ నిలిచిన బాలికలు మాట్లాడుతూ.. ఆదర్శ పాఠశాల, పిఈటీ కొండమ్మ ఆధ్వర్యంలో ఎంతో శిక్షణ అందించిందని వారు తెలిపారు. ఈ రోజు విజేతలుగా నిలిచామంటే మాకు పిఇటి కొండమ్మ చలువేనని అన్నారు. అలాగే వాలీబాల్, కోకోలో క్రడలలో ద్వితీయ స్థానంలో గెలుపొందారు. వీరికి, బహుమతులు అందజేశారు. అలాగే బాలురకు ఈ నెల 21న అనగా శనివారం క్రీడా పోటీలు నిర్వహించనున్నామన్నారు. క్రీడా అంశాలైన కోకో, కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్, చెస్, యోగ, అథ్లెట్స్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని పిడిలు నల్లప్ప విజయనిర్మల తెలిపారు. క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు.

## జీ.యం పవర్ సిస్టమ్స్‌తో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఎంఓయూ

-పత్రాలు మార్చుకున్న సంస్థ అధినేత, ట్రిపుల్ ఈ విభాగాధిపతి

ఉరవకొండ, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త


ఎంఓయూ పత్రాలు మార్చుకుంటున్న దృశ్యం

అనంతపురం నగరంలోని జీయం పవర్ సిస్టమ్స్ సంస్థతో మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలోగల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఎంఓయూ కుదుర్చుకుంది. రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం కళాశాల ట్రిపుల్ ఇఇఇ విభాగాధిపతి వై.సురేష్‌బాబు జీ.యం పవర్ సిస్టమ్స్ అధినేత ఎస్.జిలాన్‌బాషాతో ఎంఓయూ పత్రాలు మార్చుకున్నారు. ఈ సందర్భంగా వై.సురేష్‌బాబు మాట్లాడుతూ పాలిటెక్నిక్ కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలకు, పరిశ్రమల సందర్శన, శిక్షణకు ఈ ఎంఓయూ ఎంతగానో దోహదపడుతుందన్నారు. జీ.యం పవర్ సిస్టమ్స్ సంస్థలో అభ్యాసకులకు 6 నెలల శిక్షణ ఇవ్వడానికి యాజమాన్యం సుముఖత వ్యక్తం చేసిందని వివరించారు.

## వరద బాధితులకు నిస్వార్థ సంస్థ రూ.82,486 విరాళం

-మంత్రి పయ్యావుల కేశవ్‌చే కలెక్టర్ వి.వినోద్‌కుమార్‌కు అందజేత

ఉరవకొండ, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త


చెక్కును అందిస్తున్న నిస్వార్థ సంస్థ ప్రతినిధులు

విజయవాడ వరద బాధితల సహాయం కోసం నిస్వార్థ (నవతర సామాజిక స్వచ్ఛంధ సేవా సంస్థ) 82,486 రూపాయల విరాళం అందించింది. బెలుగుప్ప మండలం బి.రామసాగరం గ్రామంలో జరిగిన ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్‌కు నిస్వార్థ ప్రతినిధులు చెక్కును ముఖ్యమంత్రి సహాయనిధికి అందజేశారు. ఈ సందర్భంగా నిస్వార్థ సంస్థ వ్యవస్థాపకులు తాటికొండ వెంకట్ మాట్లాడుతూ వరద బాధితుల కోసం నిస్వార్థ సభ్యుల తరపున 34,455 రూపాయలు, ఉరవకొండ పట్టణ ప్రజల నుండి సేకరించిన 48,031 రూపాయలను కలిసి 82,486 రూపాయల విరాళాన్ని అందించడం జరిగిందని వివరించారు.

## వరద బాధితులకు ఎస్.కె.రిక్రియేషన్ క్లబ్ తరపున రూ.లక్ష విరాళం

ఉరవకొండ, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త


ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు విరాళం చెక్కును అందిస్తున్న ఉరవకొండ ఎస్.కె.రిక్రియేషన్ క్లబ్ బాధ్యులు

రాష్ట్రంలో వరద బాధితుల సహాయార్థం ఉరవకొండ పట్టణంలోని శ్రీ కరిబసవస్వామి రిక్రియేషన్ క్లబ్ తరపున ఒక లక్ష రూపాయల విరాళాన్ని అందించారు. జిల్లా కేంద్రం అనంతపురంలో రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలసిన క్లబ్ ఉపాధ్యక్షులు రేగటి నాగరాజు, కార్యదర్శి రామాంజినేయులు, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు ఈమేరకు చెక్కును మంత్రికు అందజేశారు. కష్టాల్లో ఉన్న వరద బాధితులకు తోడ్పాడునందించడానికి క్లబ్ ముందుకు రావడంపై మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు గుర్రం సుధాకర్, చాబాల ఎర్రిస్వామి, ఎర్రిస్వామినాయుడు, విజయభాస్కర్, మోపిడి గోవిందు, మారెన్న, శ్రీరాములు తదితరులు ఉన్నారు.

## గుంతకల్లు డీఎస్పీను కలిసిన టీడీపీ నాయకులు

-మర్యాదపూరకంగా కలిసి బొకే అందించి శుభాకాంక్షలు

ఉరవకొండ, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త


గుంతకల్లు నూతన డీఎస్పీ ఎ.శ్రీనివాస్‌కు బొకే అందిస్తున్న టీడీపీ నాయకులు

గుంతకల్లు నూతన డీఎస్పీ ఎ.శ్రీనివాస్‌ను శుక్రవారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెద్దముష్టూరు గ్రామానికి చెందిన చంద్రబోస్, ఇంద్రావతి మాజీ సర్పంచ్ యర్రగుంట్ల వెంకటేష్ కలిసారు. గుంతకల్లులోని సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయంలో డీఎస్పీను మర్యాదపూర్వకంగా కలిసిన వారు షాలువాతో ఆయన్ను సన్మానించి పూల బోకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణకు తమ వంతుగా సంపూర్ణ సహకారం అందిస్తామని టీడీపీ నాయకులు అన్నారు.

## ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థికసాయం

గుత్తి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త


డ్రైవర్ కుటుంబానికి ఆర్థికసాయం అందచేస్తున్న దృశ్యం

అనారోగ్యం కారణంగా బాధపడుతున్న ఆటో డ్రైవర్‌కు తోటి కార్మికులు తమ చేతనైన సాయం అందచేసి మానవత్వాన్ని ప్రదర్శించారు. గుత్తిఆర్ఎస్‌కు చెందిన ఆటో డ్రైవర్ ఖాదర్‌బాష గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అతని పరిస్థితి గమనించి తోటి డ్రైవర్లు విరాళాలు ప్రోగుచేసి 7,600 రూపాయలను అందచేశారు. ఈ సందర్భంగా వారిని సిపిఐ కార్యదర్శి నజీర్, తదితరులు అభినందించారు.

## గర్భవతులకు భోజన వసతి

గుత్తి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త


గర్భవతులకు భోజనం అందచేస్తున్న దృశ్యం

గుత్తిలోని ప్రభుత్వ వైద్యశాలలో శుక్రవారం గుమ్మనూరు సోదరుల ఆధ్వర్యంలో గర్భవతులకు భోజన వసతిని కల్పించారు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తల్లి శారద, సోదరుని భార్య త్రివేణిల జ్ఞాపకార్థం ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కోటకు చెందిన టిడిపి నేత హెచ్‌ఎం రసూల్ వారి సోదరులు గర్భవతులకు భోజన వసతి కల్పించారు. దాతలను పలువురు సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ యల్లప్ప, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

